

'శనగ' కొట్టే మిషన్‌లో పడి...
దళిత 'కూలీ' మృతి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో వేరుశనగ కొట్టే మిషన్‌లో పడి దళిత మహిళా కూలీ కొండమ్మ (35) మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. కెవిబిపురం మండలం గుంటిపేడు పంచాయతీకి చెందిన అంగెరిచెరువు ఎస్టీ కాలనీలో శ్రీనివాసులు, భార్య కొండమ్మ నివాసం ఉంటున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఓ రైతు వద్ద పనిచేస్తున్నారు. భర్త శ్రీనివాసులు ట్రాక్టర్ తోలే పని చేస్తుండేవాడు. భార్య కొండమ్మ పొలాల్లో కూలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తోంది. రోజువలే వేరుశనగ చెట్లు కొట్టే మిషన్ వద్ద బుధవారం పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కొండమ్మ మిషన్‌లో పడిపోయింది. ఇతర కూలీల సాయంతో కొండమ్మను మిషన్ నుంచి తీసి, చికిత్స నిమిత్తం తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు గుర్తించారు. బుధవారమే అంత్యక్రియలు పూర్తయ్యాయి. దళిత మహిళా కూలీ కుటుంబానికి న్యాయం చేయాల్సి ఉంది.

'వక్ఫ్' సవరణ బిల్లు 'వద్దు'

- చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వ్యతిరేకించాలి
- భూముల పరిరక్షణ ముస్లింలకే ఇవ్వండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వక్ఫ్ చట్టాన్ని రద్దుచేసి, ఆ భూముల పరిరక్షణ బాధ్యత ముస్లింలకే ఇవ్వాలని, వారి అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ముస్లిం మతపెద్దలు, వక్తలు డిమాండ్ చేశారు. భూముల కోసం చట్టాన్ని సవరించి, ఇతరులకు ఇస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. దేశంలో ముస్లింలు పేదరికంతో జీవిస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చి కార్పొరేట్ కంపెనీలకు భూములను కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతోందన్నారు. వక్ఫ్ కమిటీలో ముస్లిం సభ్యులను ఎక్కువమందిని చేర్చకుండా కేవలం ఒకరిని మాత్రమే పెట్టి, మిగతా వారంతా బిజెపికి చెందిన వారే ఉన్నారన్నారు. దేశ్యాప్తంగా ఈ చట్టానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తమవుతున్నా కేంద్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. 2020-21లోనూ ఎన్ఆర్‌సి చట్టం తీసుకొచ్చి ఉసిగొల్పడానికి ప్రయత్నిస్తే, దేశవ్యాప్తంగా ముస్లీం సంఘాలు ఉద్యమించి, చట్టాన్ని రద్దు చేసేవరకూ ఉద్యమించామన్నారు. పౌరసత్వం చట్టం వల్లనూ ముస్లింలకు అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపైనా పోరాడామన్నారు. వక్ఫ్ చట్టాన్ని రద్దు చేసేవరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు.

దేశవ్యాప్తంగా ఉద్యమిస్తాం : రఫీ హిందుస్తానీ

వక్ఫ్ చట్టాన్ని రద్దుచేసే వరకూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ ముస్లింలు పెద్దఎత్తున ఉద్యమిస్తాం. ముస్లీంల మనోభావాలను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పిస్తాం. చట్ట సవరణకు ముస్లింలతో సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం దారుణం. పార్లమెంట్‌లో చట్ట సవరణ చేయకుండా సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చూడాల్సిన బాధ్యత వారిపై ఉంది. వామపక్షాల మద్దతు తెలపడం ఆనందంగా ఉంది.

చంద్రబాబు, పవన్ అడ్డుకోవాలి : షేక్ జాఫర్ పులి, ముస్లింల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు

వక్ఫ్ చట్టాన్ని పార్లమెంట్‌లో సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్రానికి మద్దతు ఇస్తున్న ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్ స్పందించాలి. ముస్లింల అభిప్రాయాలు తీసుకోకుండా కేంద్రం ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్నా మోడీ ప్రభుత్వం విస్మరిస్తోంది. ముస్లింల పట్ల వివక్ష పాటిస్తే రానున్న రోజుల్లో ప్రజలు గుణపాఠం నేర్పుతారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం. చట్టాన్ని రద్దుచేసేవరకూ పోరాడతాం.

దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్నాం
కాశిం సాహెబ్, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్

మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టాన్ని ముస్లింలకు మేలు జరిగేలా చూడాలని, వారికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి చెప్పాం. ముస్లింలు ఎవరూ ఈ చట్టాన్ని హర్షించడం లేదు. దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్నా కేంద్రం ఎందుకు ముందుకు పోతుందో అర్థం కావడం లేదు. బిజెపి ఆడింది ఆట పాడిందిపాట అన్నట్లుగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు. ముస్లింల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలి.

దేశ సమైక్యతను కాపాడాలి : సయ్యద్ నిజాముద్దీన్, ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు

వక్ఫ చట్టాన్ని కాపాడి దేశ సమైక్యతను కాపాడాలి. దేశంలో ముస్లింల మసీదులను కూల్చివేయడం, ఆ మసీదులపై సర్వేల పేరుతో ఇమాములు, మౌజన్‌లపై దాడులు చేయించడం, వారిపై తప్పుడు కేసులు పెట్టించి జైలుకు తీసుకెళ్లడం ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో ఎక్కువగా జరుగుతున్నాయి. ముస్లిం వ్యతిరేకిగా బిజెపి వ్యవహరించడం తగదు. హిందూ ముస్లింలను విడదీయడానికి అనేక కుట్రలు పన్నుతున్నా, ఐక్యంగా ఉంటున్నాం. వక్ఫ్ చట్టాన్ని అడ్డు పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ముస్లింలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోంది.

ఎన్ఆర్‌సి తరహాలో ఉద్యమించాలి : అమీర్‌బాష, జమాతే ఇస్లామిక్ హింద్ అధ్యక్షులు

వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలంటే ఎన్ఆర్‌సి చట్టం తరహాలో ఉద్యమాలు చేయాలి. పెనుముప్పుగా మారిన ఈ చట్టంపై ఢిల్లీస్థాయిలో ముస్లింలు గళమెత్తాలి. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ఇచ్చి చట్టం రద్దుకు సహకరించాలి. దేశంలో హిందు ముస్లింలు కలిసిమెలసి ఉంటున్నా మోడీ ప్రభుత్వానికి మింగుడు పడటం లేదు. ముస్లింలను లక్ష్యంగా పెట్టుకుని మసీదులు, దర్గాలను కూల్చివేసి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముస్లింలను ఓటు వరకు వాడుకుని వదిలేయడం బాధాకరం.

ముస్లింల పోరాటానికి సిపిఎం మద్దతు : వేణుగోపాల్, సిపిఎం

మోడీ తీసుకొచ్చిన ఈ చట్టాన్ని సిపిఎం ముందు నుంచి వ్యతిరేకిస్తోంది. ముస్లింలు పెద్దఎత్తున నినదిస్తున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ముస్లింలకు నష్టం కలిగించే ఈ చట్టంపై సిపిఎం కరపత్రాలను ముద్రించి పంపిణీ చేసి అవగాహన కల్పించింది. గతంలో ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన ఎన్ఆర్‌సి చట్టాన్ని, పౌరసత్వం చట్టాన్ని వ్యతిరేకించడమే గాకుండా, ముస్లింలు చేసిన పోరాటాలకు మద్దతు ప్రకటించింది. వక్ఫ్ చట్టంపై భవిష్యత్‌లోచేసే ఉద్యమాలకు ఖచ్చితంగా సంఘీభావం తెలియజేస్తాం.

లాటరీ పద్ధతిలో ఒకటిన్నర సెంటు

శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారానికి చర్యలు
కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ వెల్లడి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఏప్రిల్ లోపు లాటరీ పద్ధతిలో ఒకటిన్నర సెంటు స్థలాన్ని శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు ఇస్తామని ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ వెల్లడించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్య పరిష్కార దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే ఏప్రిల్‌లోపు శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఒకటిన్నర సెంటు స్థలాన్ని కేటాయించి అందిస్తామన్నారు. గురువారం విజయవాడలో మంత్రులు, సిసిఎల్ఎ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, కలెక్టర్ వెంకటేశ్వర్, తుడ విసి ఎన్.మౌర్యలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. శెట్టిపల్లి భూ సమస్యల పెండింగ్ అంశాలు, క్లియరెన్స్ కావాల్సిన అంశాలపై కలెక్టర్ పూర్తిగా మంత్రులకు నివేదించారు. ఈ సందర్భంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ మాట్లాడుతూ ఒకటిన్నర సెంటు స్థలం శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఏప్రిల్ నెల ఆఖరి లోపు కేటాయించాలని ఆదేశించారు. అలాగే ఇతర అంశాలపై క్లియరెన్స్, రావాల్సిన జీఓ లపై కలెక్టర్ సంబంధిత కార్యదర్శులకు ప్రతిపాదనలు పంపి త్వరితగతిన జీవోలు వచ్చే విధంగా పర్యవేక్షించాలని, సంబంధిత కార్యదర్శులు తదనుగుణంగా పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు.

4వ రోజు విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల దీక్షలు

తిరుపతి సిటి : తమ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష గురువారం నాలుగోరోజుకు చేరింది. విద్యుత్ ఉన్నతాధికారులు అదే దారిలో వస్తూ వెళుతున్నారే తప్ప, మండుటెండలో కార్మికుల సమస్యల గురించి పట్టించుకోవడం లేదని నాయకులు వాపోయారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఏప్రిల్ 7వ తేదీ ఎస్‌సిడిసిఎల్ కార్యాలయం వద్ద మహాధర్నా చేస్తామన్నారు. ఈ దీక్షల్లో శ్రీకాళహస్తి అధ్యక్షుడు రవికుమార్, మురళి, బాబు యాదవ్, చలపతి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణాన్ని 'రంగస్థలం' కాపాడాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను రంగస్థలం తన భుజస్కందాలపై వేసుకోవాలని, వీధి నాటక కళాకారులకు ప్రభుత్వం పెన్షన్ ఇచ్చి అండగా ఉండాలని వక్తలు డిమాండ్ చేశారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ నాటక దినోత్సవం ఒ.వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేట్ లాభాల వేటలో పర్యావరణం విధ్వంసం అవుతున్న స్థితిలో పర్యావరణాన్ని కాపాడే కృషి రంగస్థలం చేయాలన్నారు. ప్రముఖ రచయిత రాసాని వెంకట రామయ్య మాట్లాడుతూ ఆదిమానవ కాలంలో పుట్టిన కళకు, నేడు పట్టణాల్లో ప్రభుత్వమే థియేటర్ కట్టించాలన్నారు. ఎ.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వీధి నాటకాల కళాకారులకు తమిళనాడులో వలే పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బొందు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి రైతులు వరి పండిస్తే దళారులు కేవలం రూ.1700 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, ప్రబుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తిరుపతి కార్యాలయంలో రైతుసంఘం విస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా కె.రంగయ్య, పి.హేమలత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జిల్లాలో చెరకు ప్రధాన పంటగా ఉండేదని, మయూర సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఐదేళ్లుగా బకాయిలు చెల్లించకపోయినా ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నాలుగేళ్లుగా పోరాటం చేస్తే రూ.16 కోట్లు చెల్లించారని, ఇంకా 30 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. నేతమ్స్‌లోనూ 30 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు.

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : జేసీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, సిబిఐసి అభివద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ లోని సమావేశ మందిరం నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ డిఆర్ఓ నరసింహులు సంబంధిత అధికారులతో కలిసి వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివద్ధి పనులలో భాగమైన పలు ఇండస్ట్రియల్ కారిడార్ నీటి సరఫరా పనులు, రోడ్లు, విషయాలు తదితర అంశాలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివద్ధి పనులకు సంబంధించిన వాటర్ పైప్ లైన్ పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్ట్ కుసంబంధించి భూసేకరణ సదరు అంశాలపై అధికారులు దష్టి పెట్టి త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సమర'భేరి'

ఈనెల 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు సిపిఎం ప్రజాచైతన్య యాత్రలను నిర్వహించింది. ఈ సందర్భంగా ఇల్లిల్లు తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా సమస్యలు వెల్లువలా సిపిఎం బృందం దృష్టికి వచ్చాయి. ముఖ్యంగా విద్యుత్ బిల్లులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా చోట్ల అర్హులుగా ఉన్న పింఛన్లు రాలేదని వృద్ధులు, వితంతువులు వాపోయారు. చాలా చోట్ల ఇళ్లు, స్థలాల సమస్యలపై గళమెత్తారు. ఈ నేపథ్యంలో తిరుపతి, రేణిగుంట, గూడూరుల్లో ప్రజా సమస్యలపై సిపిఎం నిరసనలు తెలిపింది. సమస్యలను పరిష్కరించకుంటే ఏప్రిల్, మే నెలల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉన్నతాధికారులకు అర్జీలు సమర్పించారు.

విద్యుత్ భారాలను రద్దు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - గూడూరు టౌన్

ట్రూ అఫ్ చార్జీల పేరుతో ప్రజలపై వేసిన విద్యుత్ భారాలను వెంటనే రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టడం నిలుపుదల చేయాలని, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు టి. సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. గురువారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలోని ప్రజలు నిరసన తెలిపారు. సిపిఎం కార్యాలయం నుంచి మండుటెండలో వివేకానంద రోడ్డు, ముత్యాల పేట, టవర్ క్లాక్ మీదుగా గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. టి.సుబ్రమణ్యం, గూడూరు సిపిఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ పడమర గూడూరు డి.వి.ఆర్ పల్లి వంకిన గుంట సమీపంలో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న

వారికి ఇటీవల ప్రభుత్వం ఖాళీ చేయమని నోటీసులు ఇచ్చిందన్నారు. నోటీసులను వెంటనే రద్దు చేసి వారికి పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మర్రిపల్లి మడుగు ఆక్రమణను తొలగించాలన్నారు. గూడూరు చల్లకాల్వ వద్ద ఉన్న స్మశానాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయాలన్నారు. నాయకులు బివి రమణయ్య, పుట్టా శంకరయ్య, టి.వెంకట రామిరెడ్డి, సేలం సేకరాచారి, గండికోట మధు, ప్రసాద్, పామంజి మణి పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు వినతిపత్రం సమర్పించారు.

ఇళ్లస్థలాలకై సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - రేణిగుంట

ప్రజాచైతన్య యాత్రలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పేదలు గురువారం ధర్నా నిర్వహించారు. వారం రోజుల పాటు ప్రజాచైతన్యయాత్ర నిర్వహించగా వందలాది అర్జీలు వచ్చాయి. సమస్యలను పరిష్కరించని పక్షంలో మే, జూన్‌నెలల్లో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆమరణ నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో వివేకానంద కాలనీ, వినాయకనగర్, సిబిఐడి కాలనీ పేదలు పాల్గొన్నారు. వివేకానంద కాలనీలో లక్షలు వెచ్చించి ఇళ్లు కట్టుకుంటే, కూటమి ప్రభుత్వం 130 మందివి కూల్చివేసిందన్నారు. నష్టపోయిన పేదలకు ప్రత్యామ్నాయంగా ఇంటిస్థలం కేటాయించాలన్నారు. చెంగారెడ్డిపల్లి ఏకలవ్య ఎరుకుల కాలనీలోనూ 90 ఇళ్లను కూల్చివేశారన్నారు. కృష్ణాపురం పంచాయతీ దిగువ మల్లవరం దళితులకు ఇంటి స్థలం హద్దురాళ్లు నాటించాలన్నారు. వెంకటాపురం పంచాయతి తిమ్మయ్యగుంట దళితవాడకు స్మశాన స్థలం లేదన్నారు. ఎర్రగుట్ట సర్వే నంబర్ 153/1లో దాదాపు రెండువేల మంది గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే రెవెన్యూ అధికారులు కూల్చివేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగెరి పుల్లయ్య, ప్రాంతీయ కమిటీ కన్వీనర్ హరినాథ్, సీనియర్ నాయకులు వెంకటరమణ, శివానందం, ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, రేణిగుంట కార్యదర్శి ఈశ్వరమ్మ, కష్ణ, రూరల్ కార్యదర్శి సెల్వరాజ్, తారకరామ నగర్ కార్యదర్శి సత్య శ్రీ, రాజశేఖర్, సుజాతమ్మ, దీప తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో పంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి రూరల్ గాంధీపురంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని, ఇఎస్ఐ, పిఎఫ్ 13 నెలల నుంచి చెల్లించాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని, తొలగించిన కార్మికులను పనిలో పెట్టుకోవాలని డిమాండ్‌చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు విధులు బహిష్కరించి రెండు రోజులుగా పంచాయతీ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహిస్తున్నారు. గురువారం నల్లరిబ్బన్లను కళ్లకు గంతలుగా కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి జయచంద్ర, మునిరాజు సమ్మెకు మద్దతు ప్రకటించారు. సర్పంచికి, పంచాయతీ కార్యదర్శిగా మధ్య ఉన్న విభేదాల వల్ల కార్మికులు బలవుతున్నారని, పంచాయతీలో 37 మంది కార్మికులు పనిచేస్తుంటే, 33 మందికే జీతాలు పెడతానని ఈవో చెప్పడం ఏంటని ప్రశ్నించారు. పన్నెండేళ్లుగా 37 మంది పనిచేస్తున్నారన్నారు. మూడు నెలల జీతాలు 37 మందికి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రాము, పంచాయతీ కార్మికులు వెంగమ్మ, రంగమ్మ పాల్గొన్నారు.

మగ్గుతున్న 'బాల్యం'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఆడి పాడాల్సిన పసి ప్రాయం ఇటుక బట్టీల్లో, కర్మాగారాల్లో మగ్గుతోంది.. బడిలో చదువుకోవాల్సిన చిన్నారులు బాల కార్మికులుగా మారుతున్నారు. ఇండస్ట్రియల్ కారిడారుగా దిన దినాభివద్ధి చెందుతున్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బాల కార్మికులుగా మారుతున్న చిన్నారుల సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. వీరిలో వలస బాల కార్మికులే ఎక్కువ. కొందర్ని పేదరికం కారణంగా వారి తల్లిదండ్రులే తమతో పాటు పనులకు తీసుకెళ్తుండగా, అమ్మానాన్నలు లేక ఇంకొందరు రోడ్డున పడుతున్నారు. చిన్నారులతో పనులు చేయించడం నేరమని తెలిసినా, అటు తల్లిదండ్రులు కానీ, ఇటు యాజమాన్యాలు కానీ పట్టించుకున్న పాపాన పోట్లేదు. కార్మిక శాఖ ఉన్నా లేనట్లుగానే వ్యవహరిస్తోంది. దీంతో బాలల హక్కులు హరించబడుతున్నాయి. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ఐక్య రాజ్య సమితి ఏటా జూన్ లో 'ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నా, కార్మిక శాఖ తోపాటు పలు ఎన్జీవోలు శ్రమిస్తున్నా ఆచరణ మాత్రం మిథ్యేనని చెప్పక తప్పని పరిస్థితి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గడిచిన నాలుగేళ్లుగా 32 బాల కార్మిక కేసులు నమోదు కావడం ఇందుకు తార్కాణం.

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు, కర్మాగారాలు, ఇటుక బట్టీలు, క్వారీలు, క్రషర్లు, హోటళ్లు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా ఇటుక బట్టీల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన బాల కార్మికులు పని చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటితో పాటు అనేక టీ దుకాణాలు, హోటళ్లు, మెకానిక్ షాపులు తదితర చోట్ల, వివిధ పరిశ్రమల్లో సైతం బాలకార్మికులు ఉన్నారు. అయితే అధికారులు ఫిర్యాదులు వస్తేనే వాటిలో తనిఖీలు నిర్వహిస్తున్నారనీ, లేదంటే అటు వైపు కన్నెత్తి చూడట్లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే శ్రీకాళహస్తి-ముచ్చివోలు రోడ్డు మార్గంలో ఉన్న ఓ ఇటుక బట్టీలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన చుంకి నాగ్ అనే బాల కార్మికురాలు ప్రమాదవశాత్తు నీటి తొట్టి గోడ కూలి ఇటీవల మతి చెందిన ఘటన చోటు చేసుకుంది. తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాలెం క్రాస్ వద్ద విజయ ఆగ్రో పడకల తయారీ కర్మాగారంలో 14 ఏళ్ళు కూడా నిండని నలుగురు బాల కార్మికులను సిఐటియు నాయకులు బుధవారం గుర్తించారు. వీరిలో బాలికలు కూడా ఉండటం గమనార్హం. ఇలా చెప్పుకుంటూ పోతే ఇటుక బట్టీల్లో, చిన్నాచితకా పరిశ్రమల్లో వందలకొద్దీ బాల కార్మికులున్నట్లు సమాచారం. 2020 నుంచి 2024 వరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా బాల కార్మికులకు వ్యతిరేకంగా 32 మంది యజమానులపై కేసులు నమోదు కావడం గమనార్హం. కేవలం ప్రత్యేక సందర్భాల్లోనే కాకుండా తరచూ బాల కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాల్లో కార్మిక శాఖాధికారులు తనిఖీలు నిర్వహిస్తే కొంతైనా ప్రయోజనం ఉంటుందని కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా కార్మిక శాఖ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కొరవడిన కార్మిక శాఖ నిఘా

చర్యలు తీసుకుంటాం: రంగనాథ్, అసిస్టెంట్ లేబర్ అధికారి, శ్రీకాళహస్తి

తంగేళ్లపాలెం క్రాస్ సమీపంలో నిర్వహిస్తున్న ఓ పిడకల తయారీ పరిశ్రమలో బాల కార్మికులు పనిచేస్తున్నట్లుగా తమకు ఫిర్యాదు అందింది. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. బాల కార్మికులు పనిచేస్తున్నట్టు రుజువైతే యాజమాన్యంపై కేసులు పెడతాం. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. గత నాలుగేళ్లలో 32 కేసులు నమోదు చేశాం. రూ. 1.79 లక్షలు జరిమానా విధించాం. పరిశ్రమల్లో, ఇటుక బట్టీల్లో బాల కార్మికులను పెట్టుకుని పనిచేయించుకుంటే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు.

చెరువుల పునరుద్ధరణ పనులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ప్రముఖ అమెజాన్ సంస్థ ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధిలో భాగంగా చెరువుల పునరుద్ధరణ పనులు వేగవంతం చేసినట్లు అమెజాన్ ఇండియా ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అభినవ్ సింగ్ తెలిపారు. గురువారం ఆయన తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య విభాగం ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ సమీపంలో ఉన్న సాయి రెడ్డి చెరువు వద్ద అమెజాన్ ఇండియా చేపట్టిన పునరుద్ధరణ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత చెరువు నీటి పరిమాణం మూడు రెట్లు పెరుగుతుందని భావిస్తున్నామన్నారు. రానున్న రోజులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

రామ్‌చరణ్ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : సినీ నటుడు రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా రుయా ఆస్పత్రి ఆవరణలో తిరుపతి రామ్ చరణ్ యువశక్తి సభ్యులు గురువారం మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల మురళీ, రాజారెడ్డి, బాబ్జీ, కెఎంకే లోకేష్, జీవకోన సుధా, సాయి, వేణు, త్రిలోక్, రుద్రకిషోర్, వెంకీ, తులసి, హేమంత్ కుమార్, రాజేష్ ఆచ్చారి, ఆముదాల తులసి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతి మిస్సింగ్ మిస్టరీని ఛేదించండి

ప్రజాశక్తి - పిచ్చాటూరు: సత్యవేడు నియోజకవర్గం, వరదయ్య పాలెం మండలం, పాండూరుకు చెందిన స్నేహ మిస్సింగ్ కేసును ఛేదించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. స్నేహ (26) ఈ నెల 25వ తేదీ సూళ్లూరుపేట ఆసుపత్రికి వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేస్ నమోదయ్యింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు వినతి పత్రం సమర్పించారు. అలాగే నారాయణవనం మండలం, కైలాసనాథ కోనలో పర్యాటకుల తాకిడి రోజురోజుకు ఎక్కువవుతుందని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే యువకుల కట్టడికి పోలీస్ అవుట్ పోస్ట్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. స్పందించిన ఎస్పీ తగు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.

కార్మిక సమస్యలపై పోరాడుతాం

సిఐటియు కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న వడ్డిపల్లి చెంగయ్య

ప్రజాశక్తి-వెంకటగిరి టౌన్ : గురువారం సిఐటియు వెంకటగిరి మండల కమిటీ సమావేశం కాసిపేట, సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ సిఐటియు యూనియన్‌లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన పెరిగిన కరెంట్ చార్జీలు వెంటనే తగ్గించాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆర్టీసీలో ఔట్సోర్సింగ్ కార్మికులకు జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని, అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులతో 8 గంటలు మాత్రమే పనులు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) తిరుపతి జిల్లా అధ్యక్షులు కవిత, ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఎం వి రమణ, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వెంకట్గిరి మండల అధ్యక్షురాలు సుభాషిని, నిర్మల, సిఐటియు నాయకులు సుబ్రహ్మణ్యం, పెంచలయ్య, సుబ్బరామయ్య, నాగమణి, ధనలక్ష్మి, ప్రకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా సిద్దార్థ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తిరుపతి రూరల్, గొల్లపల్లిలోని సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ 16వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి డిఆర్‌డిఏ మాజీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, కళాశాల చైర్మన్ కొండారెడ్డి, సెక్రటరీ ఆనంద్ రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఫుల్ డేకు ఫుల్ స్టాప్ పెట్టండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వేసవి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు మార్చి 15వ తేదీ నుంచి ఒంటిపూట మాత్రమే తరగతులు నిర్వహించాలని ఆదేశించినా శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు మాత్రం రోజంతా తరగతులు నిర్వహిస్తున్నాయని, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జాకీర్ అన్నారు. ఈ విషయమై గురువారం ఆయన ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.

ఆలయాలు శాంతికి నిలయాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పల్లెల్లో ఆలయాలను విరివిగా నిర్మించడం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెరిగి, గ్రామాల్లో శాంతి నెలకొంటుందని జనసేన నియోజకవర్గం ఇన్చార్జి కోటా వినుత అన్నారు. తొట్టంబేడు మండలం విరూపాక్షపురంలో గురువారం నిర్వహించిన సీతారామచంద్ర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంబాబిషేకం కార్యక్రమంలో వినుత, చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పేట చంద్ర శేఖర్, కావలి శివకుమార్, తోట గణేష్, మని, లక్ష్మణ్, పేట చిరంజీవి, తులసీ రామ్, వెంకట రమణ యాదవ్, హేమంత్, జ్యోతి రామ్, దుమ్ము రాయల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణకు బొజ్జల నివాళి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పుంగనూరు మండలం, చంద్రమాకులపల్లి పంచాయతీ, కృష్ణాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత రామకృష్ణ మృతిపట్ల శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామకృష్ణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన కుటుంబంకు టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

యువతే పార్టీకి పునాది

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: యువతే పార్టీకి గట్టి పునాది అని వైసీపీ సీనియర్ నేత, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం వైసిపి యువ జన విభాగం అధ్యక్షుడిగా సురా సురేష్ ఎన్నికైన సందర్భంగా గురువారం అంజూరు మిత్రబృందం ఘనంగా సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో జగన్, మధుసూదన్ రెడ్డిల గెలుపుకు యువత కృషిచేయాలని అంజూరు శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్నా, బుల్లెట్ జయశ్యామ్, ఉత్తరాది శరవణ కుమార్, ఉదయ్ కుమార్, ఎంఆర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల ఆగడాలకు అడవి కాలిపోతోంది

➤ అగ్నికీలలకు ఆహుతి అయిన పక్షుల పిల్లలు ➤ అడవికి వెళ్లే ఆకతాయిలను అడ్డుకునే వారెవరు ..?

"కొండ మండుతోంది.. గువ్వ గుండె కాలుతోంది. గూళ్లలో పిల్లలను వదిలి ఆహారం కోసం వెళ్లిన పక్షులకు, తిరిగి వచ్చే సరికి అడవి బూడిదై.. ఆవేదన మిగుల్చుతోంది. ఆకతాయి చేష్టలకు బలౌతున్న మూగ జీవాల రోదన స్థానికులను కంట తడి పెట్టిస్తోంది. శేషాచల అడవుల పరిధిలోని మంగళం వద్ద కొండకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దట్టమైన పొగతో, జోరుగా వీస్తున్న గాలికి అగ్ని కీలలు ఎగసి పడుతున్నాయి. అటవీశాఖ అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా.. చెడు అలవాట్లకు ఆవాసంగా అడవిని వాడుకుంటున్న ఆకతాయిలు పక్షుల రోదనను, జంతువుల వేదనను చూసైనా మారాలి.

మంగళం అటవీ ప్రాంతంలో కొండపై చెలరేగుతున్న మంటలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆకతాయిల ఆగడాలకు పచ్చని అడివి కాలి బూడిదైపోతోంది. పట్టించుకునేవారు లేక ఎన్నో జీవజాలాలకు ఆవాసమైన అడవిని కాల్చి బూడిద చేస్తున్నారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో పెడదారి పట్టిన యువత తమ వ్యసనాలకు అటవీ ప్రాంతాన్ని తమ స్థావరాలుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో వారు కాల్చి పడేసిన సిగరెట్లు నిప్పుతో అక్కడ ఉండే బోధ అంటుకొని మంటలు వ్యాపిస్తూ ఏకంగా ఎకరాల కొద్దీ పచ్చటి అడవి భూమి కాలిపోతోంది. మంగళం ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం అడవిలో మంటలు చెలరేగాయి. మంటలు ఆర్పడానికి అటవీశాఖ అధికారులు చేస్తున్న ప్రయత్నాలు రాత్రి 8 గంటల సమయంలో కూడా కొనసాగుతూనే ఉన్నాయి. మంటలకు గాలి తోడవడంతో ఆర్పడానికి చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. మంటలు దాటికి అడవిలో గుళ్ళు ఏర్పాటు చేసుకున్న పక్షులు, అందులో ఉన్న వాటి పిల్లలు మంటలకు ఆహుతి అయ్యాయి. మంటలు పెద్ద ఎత్తున వేగంగా వ్యాపిస్తుం డడంతో పిల్లలను కాపాడుకోవడానికి పక్షులు ఆ మంటల వైపు ఎగురుతూ కనిపించడంతో ప్రకృతి ప్రేమికులను కలిచి వేసింది. అడవిలోకి వెళ్లే స్థానిక యువతను అదుపు చేయాల్సిన విభాగాలు చూసి చూడనట్లు ఉండడంతో పచ్చటి అడవి మంటలకు ఆహుతి అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ ఏర్పాటు చేసే ఫైర్ లైన్స్ కూడా మంటలను అదుపు చేయలేకపోయాయి. ఇకనైనా సంబంధిత విభాగాల అధికారులు రిజర్వు ఫారెస్ట్‌లోకి ప్రవేశించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అదానీతో అగ్రిమెంటు రద్దు చేసుకోవాలి

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను ఉపసంహరించుకోవాలి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఆంధ్ర సర్కార్ అదానీతో కుదుర్చుకున్న స్మార్ట్ మీటర్ల అగ్రిమెంటును రద్దు చేయాలని, గత సీఎం జగన్ కుదుర్చుకున్న ఒప్పందాన్ని చంద్రబాబు వెంటనే రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. తిరుపతి నగరంలో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మీటర్ రీడర్స్ నిరసన చేపట్టారు. ముందుగా బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్ నుంచి ఏఐటీయూసీ, మీటర్ రీడర్స్ కార్మికులు ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, నగర కార్యదర్శి విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏపీఎస్పీడీసీఎల్ అధ్యక్ష కార్యదర్శులు పి.సురేష్ బాబు, జయమని, మీటర్ రీడర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హజరత్ వళి, కోశాధికారి రమేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అండగా రోటరీ క్లబ్

ప్రజాశక్తి -నాయుడుపేట: ఆర్థిక ఇబ్బందులు పడుతూ, నర్సింగ్ కోర్సు చదువుకుంటున్న నిరుపేద విద్యార్థిని శ్రీలక్ష్మికి నాయుడుపేట రోటరీ క్లబ్ వారు అండగా నిలిచారు. నాయుడుపేట మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న రాజేశ్వరి కుమార్తె శ్రీలక్ష్మి, తల్లి సంపాదనపై ఆధారపడి నర్సింగ్ కోర్సు చదువుతోంది. చదువు కొనసాగించడానికి తల్లి సంపాదన సరిపోక ఇబ్బందులు పడుతున్న విద్యార్థిని కష్టం, నాయుడుపేట రోటరీ క్లబ్ సభ్యులకు తెలిపింది. వారి ఆధ్వర్యంలో బెస్ట్ రన్నర్స్ యుఎస్ఏ మునగాల కృష్ణారావు ఆర్థిక సహాయంతో నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ప్రముఖ వ్యాపారవేత్త పెసల జయరాజు గోపాల్ గురువారం విద్యార్థినికి చదువు నిమిత్తమై ఒక లక్ష 20వేల రూపాయల నగదును అందజేశారు ఆయన మాట్లాడుతూ విద్యార్థిని శ్రీలక్ష్మి నాలుగు సంవత్సరాల నర్సింగ్ చదువుకు అవసరమయ్యే ఖర్చు రోటరీ క్లబ్ భరిస్తుందని తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థినీలకు, ఒంటరి మహిళలకు విద్య, వైద్యం కోసం అవసరమైన ఆర్థికసహాయం అందించేందుకు నాయుడుపేట రోటరీ క్లబ్ ఎల్లప్పుడు ప్రాధాన్యత ఇస్తుందని క్లబ్ ప్రెసిడెంట్ జయరాజ గోపాల్ తెలిపారు.

పగడాల మృతిపై సిబిఐ విచారణ జరపాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి : రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన ప్రవర్తకులు పగడాల ప్రవీణ్ మరణం మిస్టరీగా ఉందని, దీనిపై సిబిఐ విచారణ జరిపించా లని తిరుపతి పాస్టర్స్ ఫెలో షిప్ అధ్యక్షులు అరుల్ అరుసు డిమాండ్ చేశారు. తిరుపతి జీవకోనలోని చర్చిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ రాజమండ్రి సమీపంలో ప్రవీణ్ మతి చెందాడని, ద్విచక్ర వాహనంపై వెళుతూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మతి చెందినట్లు పోలీసులు ప్రకటించారని గుర్తు చేశారు. కానీ పగ డాల ప్రవీణ్ మతదేహం పై గాయాలు ఉండడంతో ప్రభుత్వానికి, పోలీస్ అధికారులకు రాష్ట్రం లోని క్రైస్తవ నాయకులు ఫిర్యాదు చేయడంతో, స్పందించి క్రైస్తవు నాయకులు ఎదుటే ప్రవీణ్ మతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారని, ఆయన మతిని అనుమానాస్పద కేసుగా నమోదు చేశారన్నారు. పగడాల ప్రవీణ్ మరణం పై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ తిరుపతి అధ్యక్షులు వెంకటేష్, జైపాల్, దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా సిపిఐ ర్యాలీ

తిరుపతి సిటీ : మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మార్చి 23వ తేదీన స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ వర్ధంతి రోజు నుంచి మహనీయులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ముగింపు సభ జరపాలని నిర్ణయించారు. అందులో భాగంగానే తిరుపతి బైరాగి పట్టెడ రామానాయుడు స్కూల్ నుంచి సీపీఐ కార్యకర్తలు మతోన్మాద బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఐ కార్యాలయం లో చిన్నం పెంచలయ్య అధ్యక్షత న బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ హాజరై మాట్లాడుతూ దేశ హోం మినిష్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కించపరచడం మంచిది కాదన్నారు. రాష్ట్ర నాయకులు ఎ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి పాల్గొన్నారు.

రుయా అవినీతిపై నిగ్గుతేల్చాలి : సిఐటియు

తిరుపతి టౌన్ : రుయా ఆస్పత్రిలో గత కొంతకాలంగా అవినీతి అక్రమాలకు కేంద్రంగా మారిందని, కలెక్టర్ జోక్యం చేసుకుని నిజాలు నిగ్గు తేల్చాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీలో వైద్యసేవలు అందించిన డాక్టర్లకు ప్రభుత్వం ప్రోత్సాహం కింద అందించిన 14.55 లక్షలను ఒహెచ్‌డి స్థాయి అధికారి స్వాహా చేశారంటూ వస్తున్న వార్తలపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు.

రామిరెడ్డిపల్లి ఉప సర్పంచ్‌గా వెంకటరమణ

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి) చంద్రగిరి మండలం, రామిరెడ్డి పల్లి వైసిపికి కంచుకోటగా ఉండేది.ఆ కంచుకోటలో గురువారం ఉప సర్పంచ్ పదవిని చేజిక్కించుకొని టీడీపీ జండా ఎగరవేసింది. గత ఉప సర్పంచ్ రాజీనామా చేయడంతో ఎన్నికను నిర్వహించినట్లు యంపిడిఓ వెంకట రత్నం నాయుడు తెలిపారు. 9 మంది వార్డు సభ్యులకు గాను 7 మంది ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ వైసిపి అరాచకానికి రామిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ ఎన్నికతో చెక్ పడిందని అన్నారు. గతంలో స్థానిక ఎన్నికల సందర్భంగా వైసీపీ ఎవరిని నామినేషన్ కూడా వేయనీయకుండా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌస్ బాషా, నాగరాజ నాయుడు, మురళీధర్, సునీల్, సిద్దయ్య నాయుడు, వాసుదేవ నాయుడు, మేఘవర్ణం నాయుడు, పురుషోత్తం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెబ్ ల్యాండ్‌లో తప్పుల సవరణకు అవకాశం

ప్రజాశక్తి -కోట : కోట మండలం, స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ తహశీల్దార్ కటారి జయ జయ రావు, వీఆర్వోలు, గ్రామ సర్వేర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. పట్టాదారు వెబ్ ల్యాండ్‌లో తప్పులున్నాయని, రైతులు తాహాసిల్దార్ కార్యాలయానికి వస్తున్నారని తాహశీల్దార్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన రైతుల వివరాలను వెరిఫికేషన్ చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఇలాంటి సమస్యలపై రైతులు అర్జీ పెట్టుకుంటే పరిష్కరిస్తామని తెలిపారు.

ఇంటి పట్టాలు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని మూడో వార్డుకు చెందిన, పిళ్లారి పట్టు దగ్గర 186 బార్ సబ్ డివిజన్ 8 9 లో 2008లో ఇంటి స్థలాలు 150 మందికి ఇవ్వడం జరిగింది. వారికి పట్టాలు ఇవ్వాలని పుత్తూరు తహసిల్దార్ వెంకటేశ్వర్లుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ సుందరయ్య నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పుత్తూరు పట్టణ కార్యదర్శి డి మహేష్, సిపిఎం నాయకులు, కె.ఆర్ సుబ్రహ్మణ్యం పిళ్లై, ఏ.విజయ్, కుమార్, శివ, సుందరయ్య నగర్ కాలనీవాసులు, కల్పనమ్మ, అరుణ, జయమ్మ, కైలాసమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆ సారు రూటే వేరప్పా..!

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని భాస్కర్ పేటలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి తీరే వేరన్న విమర్శలు వస్తున్నాయి. ఆయన విధులకు సక్రమంగా హాజరు కాకుండా వచ్చిన ట్లు రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సిఐటి యు నాయకులు గురువారం ఆసుపత్రి సందర్శనకు వెళ్ళగా మధ్యాహ్నం 12 గంటలైనా వైద్యాధికారి అందుబాటులోకి రాలేదు. ఆయన గత 4 రోజులుగా సంతకాలు మాత్రం చేస్తున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య మండిపడ్డారు. ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటూ పేద ప్రజలకు వైద్యం చేయకుండా, విధులకు డుమ్మా కొట్టి తిరుగుతున్న సదరు వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని గురవయ్య కోరారు.

తిరుపతి రూరల్ ఎంపిపి వైసిపి కైవసం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ ఎన్నికల్లో వైసీపి ఘన విజయం సాధించింది. గతంలో వైఎస్ఆర్ సీపీ ఎంపీపీగా వున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రాజీనామా చేసి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడంతో తిరుపతి రూరల్ ఎంపీపీ స్థానం ఖాళీ అయ్యింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయడంతో తిరుపతి రూరల్ ఎంపీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మూలం చంద్రమోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరుపతి రూరల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ ఎన్నిక గురువారం జరిగింది. రూరల్ ఎంపీటీసీలు భారీ బందోబస్తు నడుమ ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. మండలంలో మొత్తం 37 మంది ఎంపీటీసీ సభ్యులు వుండగా అందులో 34 మంది హాజరు కావడంతో ఎన్నిక నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకున్నారు. తిరుపతి రూరల్ మండలం నుంచి ఎంపీపీగా ఒకే వ్యక్తి 'బి' ఫాం అందించడంతో ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రత్యేక సమావేశానికి హాజరైన 34మంది ఎంపీటీసీల్లో 33 మంది ఎంపీటీసీలు ఆమోదం తెలపడంతో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి మూలం చంద్రమోహన్ రెడ్డిని ఎంపీపీగా గెలిచినట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎంపీటీసీల ఆమోదంతో ఎంపీపీగా ఎన్నికైన మూలం చంద్రమోహన్ రెడ్డికి డిక్లరేషన్ అందించి, అక్కడికక్కడే ప్రమాణ స్వీకారం చేయించారు.

క్రైం న్యూస్

టిడ్కో గృహాల సమీపంలో యువకుడి మృత దేహం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రూరల్ పరిధిలోని టిడ్కో గృహాల సమీపంలో ముళ్ళ పొదల వద్ద కుళ్లి పోయిన యువకుడి మృత దేహం లభ్యమైన సంఘటన చోటు చేసుకుంది. గూడూరు రూరల్ పోలీసుల కథనం మేరకు మృత దేహం కుళ్లి వాసన వస్తుందని స్థానికులు గుర్తించి సమాచారం ఇచ్చారన్నారు. మృతుడు గూడూరు రూరల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన సాయల్(19) గా గుర్తించామన్నారు. ఈనెల 18 నుండి అతను కనిపించడం లేదని, 20 వ తేదిన మృతుడు తల్లి దండ్రులు ఫిర్యాదు చేశాంన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృత దేహాన్ని శవ పంచనామా నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దాయాదుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: బుదవారం రాత్రి పది గంటల సమయంలో పొలాలకు పోవు దారి విషయమై దాయాదుల మధ్య జరిగిన ఘర్షణలో నలుగురు గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. స్థానిక చిట్టేవాండ్లపల్లికి చెందిన చిట్టి క్రిష్ణయ్య, సమీప దాయాది చెంగయ్యల మధ్య పొలాలకు పోవు దారి విషయంలో సమస్య ఏర్పడింది. ఈవిషయమై తహసీల్దారు జనార్ధనరాజుకు పిర్యాదు చేయడంతో తహసీల్దారు క్షేత్ర స్థాయిలలో పరిశీలించారు. ఈవిషయంలో ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి పరస్పరం దాడులకు దిగారు. ఈదాడుల్లో చిట్టి క్రిష్ణయ్య, చిట్టి భాను, చిట్టి వెంకట్రామయ్య, దాసరి చెంగల్రాయులుకు తీవ్రగాయాలుకాగా, వారిని చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. స్వల్ప గాయాలైనవారికి స్థానిక చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. భాకరాపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల్లో చెంచు కృష్ణయ్య ఘన విజయం

ప్రజాశక్తి - నాయుడుపేట : నాయుడుపేటలో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో లాయర్ ఏ.చెంచు కృష్ణయ్య ప్యానెల్ విజయం సాధించింది. నాయుడుపేట లాయర్ భార్ అసోసియేషన్‌కు సంబంధించి ఎన్నికలు గురువారం నాయుడుపేట న్యాయస్థానం వద్ద నిర్వహించారు. ఓటు అర్హత ఉన్న లాయర్లు 42 మంది ఉండగా, అందులో 38 ఎన్నికలకు హాజరయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాయుడుపేటకు చెందిన సీనియర్ లాయర్లు ఏ. చెంచుకృష్ణయ్య, పెసల చెంగయ్యలు పోటీచేయగా పెసల చెంగయ్య పై ఏ.చెంచు కృష్ణయ్య ఘన విజయం సాధించారు. జరిగిన ఎన్నికల్లో చెంగయ్య ప్యానల్‌కు కనీస మద్దతు కూడా దక్కకపోవడం గమనార్హం. విజయం సాధించిన చెంచు కృష్ణయ్య మాట్లాడుతూ ఫ్యానల్ మాపై నమ్మకంతో మాకు విజయం చేకూర్చిన లాయర్ల అభివృద్ధికి తోడ్పడతామని నాయుడుపేట అసోసియేషన్‌కు మరింత గౌరవం తీసుకొచ్చే విధంగా ముందుకు వెళతామని తెలియజేశారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఈనెల 20, 21 వ తేదీల్లో తిరుపతిలో జరిగిన కబడ్డీ ఛాంపియన్ ట్రోఫీ అండర్ -14, అండర్ -17 విభాగాల్లో గూడూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ సనత్ కుమార్ క్రీడాకారులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. గెలుపొందిన క్రీడాకారులు జాషువా, లోకేష్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు భారతి , శివ కుమార్ , హరి కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

భూముల పరిశీలన

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ఆలత్తూరు భూములను గురువారం ఉదయం ఏపీఐఐసీ ఎస్డి సి భాను ప్రకాష్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆరిఓలు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పట్టాలున్న రైతులకు భూమి హక్కులు, సదుపాయాలు వారికి చెదేట్లుగా రెవిన్యూ అధికారులు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ నల్లయ్య, మండల సర్వే రాజ్ కుమార్, వీఆర్వో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF X ADDL. DISTRICT JUDGE, TIRUPATI
I.A. No. 68/2022
A.S.No.168/2018
C.Muni Reddy (Died) & Others ... Petitioners / Appellant
Vs.
M.Srinivasan & Others... Respondents
Notice to the Respondent No.12
R-12)K.S.Swathi W/o. Late K.S.Raghu, D.No.235, G.N.Mada Street, Tirupati

పై కనిన ఎల్.ఆర్.పిటిషనర్‌లో 12వ రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తం తేది: 25.04.2025న ఉదయం 10.30.గంIIలకు పైకనిన 12వ రెస్పాండెంట్ పైకనిన కోర్టులో హాజరై సమాధానం చెప్పుకోవలసినదిగా కోర్టు వారు వాయిదా వేసియున్నారు. రానియెడల పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా: 25.04.2025

పి.ప్రభాకర్‌నాయుడు,
అడ్వకేట్, తిరుపతి,

IN THE COURT OF ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION):: TIRUPATI
O.S.No. 126 of 2023
B.R. Chaithanya ... Plaintiff
Vs...
M/s. Cherishma Housing Pvt. Ltd., Rep., by Its M.D., Sri C.N. Mallikarjuna Reddy And two others ... Defendants
SUIT SUMMONS TO DEFENDANT NOS.1 TO 3 BY WAY OF SUBSTITUTE SERVICE
TO
D-1. M/s. Cherishma Housing Pvt. Ltd., having its office at 508 A-5th Floor, Chenji Plaza, K.T. Road, Tirupati - 517 501,Tirupati District, Represented by Its Managing Director C.N. Mallikarjuna Reddy.
D-2. Sri. C. N. Mallikarjuna Reddy, S/o C. N. Bheema Reddy, Managing Director of M/s Cherishma Housing Pvt. Ltd. R/o. D.No.512, Reddy & Reddy Colony, Tirupati-517 501, Tirupati District.
D-3. Smt. P. Sridevi, W/o. P. Murali Krishna, Director of M/s Cherishma Housing Pvt. Ltd. R/o of D.No.2/55, Plot No.97, Srinivasapuram, Tiruchanur, Tirupati Rural, Tirupati District.

Take notice that, the Plaintiff has filed the above suit against you which stands posted to 02-04-2025 for your appearance. Hence you are hereby required to appear before the above named Court on the aforesaid date at 10.30 a.m. onwards either in person or through an advocate and file your objections else, the matter will be decided as exparte.
Hearing Date: 02-04-2025

K. RAMANATHAN,
ADVOCATE, THIRUPATHI

మహారాజశ్రీ మూడవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) :: తిరుపతి వారి కోర్టు నందు
I.A. No. 31 of 2024 in
O.S. No. 140 of 2024
కే. చంద్రమోహన్ ... పిటిషనర్/వాది
ఏ. నాగరాణి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
3వ రెస్పాండెంట్ కు పిటిషన్ యందు నోటీసు
3వ రెస్పాండెంట్ :
ఏ. బాల శంకర్ S/O ఏ. సుబ్రహ్మణ్యం R/O ప్లాట్ నెంబర్ 502, పద్మావతి హోమ్స్ అపార్ట్మెంట్, యోగిమల్లవరం, తిరుచానూరు, తిరుపతి రూరల్ మండలం, తిరుపతి జిల్లా.

ఇందుమూలముగా, పై 3వ రెస్పాండెంట్ కు తెలియచేయునది ఏమనగా గౌరవ మూడవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) :: తిరుపతి, న్యాయమూర్తి గారి ఆదేశాల మేరకు, 3వ రెస్పాండెంట్ తేది 08.04.2025 న సదరు గౌరవ న్యాయమూర్తి గారి కోర్టు నందు ఉదయం 10.30 గంటలకు మీరు గాని లేదా మీ వకీలు ద్వారాగాని హాజరై మీ తరపు వాదన తెలుపవలెను. అట్లు సదరు గౌరవ న్యాయమూర్తి గారి ఆజ్ఞ అనుసరించక, హాజరు కాని పక్షములో మీ పరోక్షములో తీర్మానం తీసుకొనబడును.

దావా తేది : 08.04.2025
// By Order of the Court//
జి. శ్రీనివాసులు గౌడ్,
జి. జ్యోత్స్న
న్యాయవాదులు – తిరుపతి

IN THE COURT OF X ADDL. DISTRICT JUDGE, TIRUPATI
I.A. No. 69/2022
A.S.No.168/2018
C.Muni Reddy (Died) & Others ... Petitioners / Appellant
Vs.
M.Srinivasan & Others... Respondents
Notice to the Respondent No.12
R-12)K.S.Swathi W/o. Late K.S.Raghu, D.No.235, G.N.Mada Street, Tirupati

పై కనిన ఎల్.ఆర్.పిటిషనర్‌లో 12వ రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తం తేది: 25.04.2025న ఉదయం 10.30.గంIIలకు పైకనిన 12వ రెస్పాండెంట్ పైకనిన కోర్టులో హాజరై సమాధానం చెప్పుకోవలసినదిగా కోర్టు వారు వాయిదా వేసియున్నారు. రానియెడల పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా: 25.04.2025

పి.ప్రభాకర్‌నాయుడు,
అడ్వకేట్, తిరుపతి,

IN THE COURT OF X ADDL. DISTRICT JUDGE, TIRUPATI
I.A. No. 70/2022
A.S.No.168/2018
C.Muni Reddy (Died) & Others ... Petitioners / Appellant
Vs.
M.Srinivasan & Others... Respondents
Notice to the Respondent No.12
R-12)K.S.Swathi W/o. Late K.S.Raghu, D.No.235, G.N.Mada Street, Tirupati

పై కనిన ఎల్.ఆర్.పిటిషనర్‌లో 12వ రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తం తేది: 25.04.2025న ఉదయం 10.30.గంIIలకు పైకనిన 12వ రెస్పాండెంట్ పైకనిన కోర్టులో హాజరై సమాధానం చెప్పుకోవలసినదిగా కోర్టు వారు వాయిదా వేసియున్నారు. రానియెడల పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా: 25.04.2025

పి.ప్రభాకర్‌నాయుడు,
అడ్వకేట్, తిరుపతి,

మహారాజశ్రీ మూడవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) :: తిరుపతి వారి కోర్టు నందు
O.S. No. 140 of 2024
కే. చంద్రమోహన్ ... వాది
ఏ. నాగరాణి మరియు ఇతరులు ... ప్రతివాదులు
3వ ప్రతివాదికి దావా యందు సమన్లు
3వ ప్రతివాది :
ఏ. బాల శంకర్ S/O ఏ. సుబ్రహ్మణ్యం R/O ప్లాట్ నెంబర్ 502, పద్మావతి హోమ్స్ అపార్ట్మెంట్, యోగిమల్లవరం, తిరుచానూరు, తిరుపతి రూరల్ మండలం, తిరుపతి జిల్లా.

ఇందుమూలముగా, పై 3వ ప్రతివాదికి తెలియచేయునది ఏమనగా గౌరవ మూడవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) :: తిరుపతి, న్యాయమూర్తి గారి ఆదేశాల మేరకు, 3వ ప్రతివాది తేది 08.04.2025 న సదరు గౌరవ న్యాయమూర్తి గారి కోర్టు నందు ఉదయం 10.30 గంటలకు మీరు గాని లేదా మీ వకీలు ద్వారాగాని హాజరై మీ తరపు వాదన తెలుపవలెను. అట్లు సదరు గౌరవ న్యాయమూర్తి గారి ఆజ్ఞ అనుసరించక, హాజరు కాని పక్షములో మీ పరోక్షములో తీర్మానం తీసుకొనబడును.

దావా తేది : 08.04.2025
// By Order of the Court//
జి. శ్రీనివాసులు గౌడ్,
జి. జ్యోత్స్న
న్యాయవాదులు – తిరుపతి

సంస్కృత ఛాత్ర ప్రతిభ సమారోహం ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతిలో ప్రతి సంవత్సరం భారతదేశంలోని సంస్కృత విశ్వవిద్యాలయాల్లో అధ్యయనం చేస్తున్న సంస్కృత విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీయడానికి నిర్వహించే ఆల్ ఇండియా సాంస్క్రిట్ స్టూడెంట్స్ టాలెంట్ ఫెస్టివల్ 2024-25 ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు విశ్వవిద్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంస్క్రిట్ అకాడమీ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొ.పెన్నా మధుసూదన్, విశ్వవిద్యాలయ కులపతి ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, కోఆర్డినేటర్స్‌గా సాహిత్య విభాగ సహచార్యులు డాక్టర్ సిహెచ్ నాగరాజు, అడిషనల్ కోఆర్డినేటర్‌గా వ్యాకరణ విభాగ సహాయకాచార్యులు డాక్టర్ ఉదయం హెగ్డే, సభా సంచాలకులుగా సాహిత్య విభాగ సహచార్యులు డా.భరత్ భూషణ్ రథ్, కులానుశాసకులు ప్రొ.సి.రంగ నాథన్, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొ.ఎస్.దక్షిణా మూర్తి శర్మ, సాహిత్య సంస్కృతి డీన్ ప్రొ. సత్యనారాయణ ఆచార్య, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొ.ఎన్.లతా, ఫినాన్స్ ఆఫీసర్ ఇంచార్జ్ ప్రొ. రాధా గోవింద త్రిపాఠి, పిఆర్వో ప్రొ.వి. రమేష్ బాబు, ఎ.పి.ఆర్.ఓ డా.కనపాల కుమార్, విశ్వవిద్యాలయం విద్యార్థులు, విభిన్న విద్యాసంస్థల నుంచి ప్రతిభాగులు, విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పరుగులు పెడుతోంది : ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు : కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. గురువారం నారాయణవనం మండలం, కశింమిట్ట సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సిమెంట్ రోడ్డు, గోకులం షెడ్లు నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. అనంతరం నారాయణవనం మండల కేంద్రంలోని అంగన్ వాడి సెంటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్, ఎంపీపీ దివాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పి.గోవిందస్వామి, మాజీ నెడ్ నారాయణవనం మాజీ సర్పంచ్ కె ఎస్ రవి, సర్పంచ్ కేజీ శారదమ్మ, గణేషన్, వైస్ ఎంపీపీ శివశంకర్, పిఆర్ డిఈ, ఎంపీడీవో గుణశేఖర్, తహశీల్దార్, పిఆర్ ఏఈ నరేష్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సుకన్య, అంగన్వాడి, సిడిపిఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి -దొరవారిసత్రం : మండల పరిధిలోని చందనముడి ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి క్రిష్ణయ్య, తల్లంపాడు కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మజలు గురువారం విద్యార్థులకు రెడీ మేడ్ దుస్తులు పంపిణీ చేశారు. జై భీమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సూళ్లూరుపేటకు చెందిన సుల్తాన్ బాషా, రెహానాల దాతృత్వంతో పాఠశాల పిల్లలకు దుస్తులు అందించారు. ఈ సందర్భంగా యంఇఓ కృష్ణయ్య సుల్తాన్ భాషాను, ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ మల్లేపల్లి సంధ్యాదేవి, పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటరమణమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసుకోండి

ప్రజాశక్తి -కోట : క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు ప్రభుత్వం ప్రయోగాత్మ కంగా తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రి సౌజన్యం తో పింక్ బస్ పేరిట మొబైల్ స్క్రీనింగ్ వాహ నం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గురు వారం కోట మండలం కోటలోని గ్రామ సచివా లయం-1 ఆవరణలో పింక్ బస్ ఏర్పా టు చేశారు. తిరుపతి పార్లమెంట్ మైనా రిటీ నాయ కులు షేక్ జలీల్ అహ్మద్, స్థానిక టీడీపీ ప్రజా ప్రతినిధులతో కలిసి పింక్ బస్ ను సందర్శించి క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కేన్సర్లను ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యమేనన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టేడు పీహెచ్‌సీ వైద్యాధికారి నాగరాజు, స్థానిక ఎంపీటీసీలు షేక్.షంషుద్దీన్, దారా సురేష్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు ,స్విమ్స్ ఆసుపత్రి వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొలంలోకి దారి చూపించండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని మంగళపూరు గ్రామస్తులు తమ పొలంలోకి దారి చూపించాలని గూడూరు తహశీల్దారుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గూడూరు మండల పరిధిలోని మంగళపూరు గ్రామంలో సర్వే నంబర్ 95-1ఎ, 95-1బి, 95-1సి, 95-1డి, 95-2ఇ లో తమకు 4 ఎకరాల10 సెంట్లు భూమి ఉందన్నారు. మేము పొలంలోకి దారి విషయమై హైకోర్టులో పిటిషన్ వేయగా 2025 జనవరి 30న విచారించి ఆర్డర్ ఇచ్చారని తెలిపారు. పొలాలకు వెళ్ళుటకు దారి లేదన్నారు. అధికారులు స్పందించి దారి చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓజిలి పెంచలయ్య, బూదూరు గురవయ్య, బల్లి సునీత, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా మురళి ఉద్యోగ విరమణ మహోత్సవం

ప్రజాశక్తి - రామచంద్రపురం : మండలంలోని కమ్మ కండ్రిగ చేకూరి నాగమ నాయుడు ఎర్రమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న తిరుమణ్యం మురళి పదవి వివరణ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య, జగన్నాథం, రాజశేఖర్, చిరంజీవులు. పాఠశాల కమిటీ చైర్మన్ చిట్టిబాబు, దిలీప్ కుమార్, శ్రీనివాసులు విజయలక్ష్మి ,భార్గవి, బాలి ప్రసాద్ విశ్వనాథం సుబ్రహ్మణ్యం. మునిరాజ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

రంజాన్ ఏర్పాట్లు పరిశీలించిన ఎంఎల్ఏ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ ఈ నెల 31వ తేది జరిగే రంజాన్ ప్రార్థనల కోసం ఈద్గా మైదానంలో మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కార్పోరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సహాయ కమిషనర్ అమరయ్య, ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించారు. గురువారం ఉదయం మైదానంలో జరుగుతున్న పనులును పరిశీలించి శనివారం నాటికి పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. ముస్లింలను అన్ని రంగాల్లో అభివద్ధిలోకి తీసుకొచ్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికష్ణ, ఈద్గా కమిటీ నూతన ఛైర్మన్ రఫీ, టిడిపి మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా, కార్పొరేటర్ ఎస్ కే బాబు పాల్గొన్నారు.

త్వరలోనే తిరుపతి ఇంట్రా మోడల్ బస్‌స్టేషన్ నిర్మాణం

తిరుపతి టౌన్ : త్వరలోనే తిరుపతి ఇంట్రా మోడల్ బస్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి చెప్పారు. గురువారం మంత్రితో ఎంపి బేటీ అయ్యారు. ఈ సందర్భంగా నాయుడుపేట, తూర్పు కనుపూరు జాతీయ రహదారి -71లో ప్యాకేజ్ 4, వరగలి క్రాస్, తూర్పు కనుపూరు జాతీయ రహదారి-516 డబ్ల్యూ ప్యాకేజ్ 2లో సర్వీస్ రోడ్లు, వెహికల్ అండర్ పాస్ లు మంజూరు చేసి సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీ కోరారు. ఈ రహదారుల్లో రూపొందించిన అండర్ పాస్ ల డిజైన్ కారణంగా ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని, ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల రవాణా విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. శ్రీకాళహస్తి నుండి ముచ్చువోలు, వెంకటగిరిల రోడ్డును కలిపేందుకు యాక్సెస్ రోడ్డు, చావలి నుండి గుర్రపుతోట జంక్షన్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ, చిల్లకూరు నుండి గుర్రపుతోట వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని అభ్యర్థించారు.

ఉపాధి పనులు కల్పించండి

ప్రజాశక్తి - రామచంద్రాపురం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని కూలీలకు ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలని తిరుపతి జిల్లా నీటి యాజమాన్యపు సంస్థ పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్ కోరారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ 18వ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో కూలీలు ఉపాధి హామీ పనులు చేసేందుకు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల లోపు పనులు ముగించాలని తెలిపారు. కూలీలకు పని ప్రదేశంలో వేసవి ఉపశమనవసతులు కల్పించాలన్నారు. ఈ సభలో డ్వామా విజిలెన్స్ ఆఫీసర్ శివయ్య, ఎంపీడీవో ఇందిరమ్మ, ఏపీడి రెడ్డప్ప, జేఈ మమత, సాంకేతిక సహాయకులు నాగరాజు, సుదర్శన్, మురళి, ఆరోగ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాస్ పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ముందస్తు రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రాష్ట్రీయ సేవ సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, డైరెక్టర్ నాగరాజు ఆదేశాలనుసారం గురువారం పుత్తూరు స్థానిక రాస్ కార్యాలయంలో 164 మంది మహిళలతో ఇఫ్తార్ విందు ఇచ్చి ముందస్తు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మతపెద్దలు షౌకత్ అలీ, రహ్మతుల్లా, హబీబ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారి రవి, రాస్ సిబ్బంది శేఖర్, తేజ, ఏకంబరం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దశేష వాహనంపై కోదండ రాముడు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తిరుపతి శ్రీ కోదండరామస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా మొదటిరోజు గురువారం రాత్రి పెద్దశేష వాహనంపై సీత లక్ష్మణ సమేత రామచంద్రమూర్తి భక్తులకు కను విందు చేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈ వో రవి, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పవర్ లూమ్స్ కార్మికుల సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పవర్ లూమ్స్ (మర మగ్గాలు)కు ఉచిత విద్యుత్ జీవోను విడుదల చేసిన సందర్భంగా నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌ను చేనేత కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ధనపాల్, గణేష్, ఎలుమలై (అమ్ములు), కరుణాకరన్, అశోక్, డిజి ధనపాల్, అనుబ్బు, శ్రీరామ్ బాలాజీ,పొన్ను స్వామి,తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : సకాలంలో ఆస్తి పన్ను , కుళాయి పన్నులు చెల్లించి గూడూరు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ పన్ను బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీని ఇస్తున్నామని తెలిపారు.

విద్యార్థులు పాఠశాల అసెంబ్లీకి హాజరవ్వాలి

ప్రజాశక్తి -కోట : పాఠశాలలో ఉదయాన్నే ఏర్పాటు చేసే అసెంబ్లీ కార్యక్రమానికి సకాలంలో అందరూ విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోట యంఈఓ దారా మస్తానయ్య సూచించారు. ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని తిన్నెలపూడి గ్రామంలోని ఎమ్‌పియుఎస్‌ను తనిఖీ చేశారు. పాఠశాలఅసెంబ్లీకి హాజరయ్యారు.

టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యవర్గానికి ధన్యవాదాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఏపి టెన్నికాయిట్ అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు 13 ఉమ్మడి జిల్లాల స్థానంలో, 26 జిల్లాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనుటకు ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకొంటున్నట్లు మయూరి శ్యామ్ పేర్కొన్నారు. ఇంతకాలం సహకరించిన టెన్ని కాయిట్ అసోసియేషన్ కార్యవర్గానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సోమశేఖర్ రెడ్డి మృతికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం, బాలి నాయుడు కండ్రిగ పంచాయతీకి చెందిన పిడతల కోన ఆయకట్టు ప్రెసిడెంట్, టిడిపి సీనియర్ నాయకులు సోమశేఖర్ రెడ్డి అనారోగ్యముతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మృతి దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు జానా వెంకటయ్య, ధనుంజయ నాయుడు, మహిళ జిల్లా నాయకురాలు లక్ష్మీ ప్రసన్న, హైమావతి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు, ఐసర్ వద్ద బస్ షెల్టర్ లేకపోవడంతో వేసవిలో విద్యార్థులు ఆర్టీసీ బస్సుల కోసం మండుటెండలో వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఐసర్ నుండి వెంకటగిరి, తిరుపతి వైపు వెళ్లే విద్యార్థులు, ఫ్యాకల్టీ, కార్మిక సిబ్బంది బస్సుకోసం వేచి చూడాలంటే నిలువ నీడ లేని పరిస్థితి. సుమారు 500 మందికి పైగా నిత్యం ప్రయాణిస్తుంటారని, అందరూ మండుటెండలో అవస్థలు పడుతున్నారని అధికారులు స్పందించి బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.